# భారతదేశం-EU: నాల్గవ వ్యూహాత్మక భాగస్వామ్య సమీక్ష సమావేశం

మే 09, 2023

భారతదేశం మరియు యూరోపియన్ యూనియన్ తమ నాల్గవ వ్యూహాత్మక భాగస్వామ్య సమీక్ష సమావేశాన్ని 08 మే 2023న న్యూఢిల్లీలో నిర్వహించాయి. భారతదేశం వైపు సెక్రటరీ (పశ్చిమ) శ్రీ సంజయ్ వర్మ నాయకత్వం వహించగా, EU వైపు గౌరవనీయులు Ms. హెలెనా కోనిగ్, ఎకనామిక్ అండ్ గ్లోబల్ ఇష్యూస్, యూరోపియన్ ఎక్స్‌టర్నల్ యాక్షన్ సర్వీస్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ నాయకత్వం వహించారు.

2. 2020లో జరిగిన 15వ ఇండియా- EU శిఖరాగ్ర సదస్సులో అంగీకరించిన 'భారత్-EU వ్యూహాత్మక భాగస్వామ్యం: ఎ రోడ్ మ్యాప్ టు 2025'లో వివరించిన విస్తృతమైన భారత్-ఈయూ ద్వైపాక్షిక సంబంధాలను ఇరుపక్షాలు సమీక్షించాయి. G 20 అధ్యక్షతన భారతదేశం నిర్వహించిన సమావేశాల నేపథ్యంలో భారతదేశం మరియు EU తమ విజయవంతమైన ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతమైన సమీక్షను నిర్వహించాయి.

3. వాతావరణం, క్లీన్ ఎనర్జీ, బయోడైవర్సిటీ, సర్క్యులర్ ఎకానమీ, రిసోర్స్ ఎఫిషియెన్సీ, స్మార్ట్ అర్బనైజేషన్, ట్రేడ్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్, ఎడ్యుకేషన్, మొబిలిటీ, డేటా ప్రొటెక్షన్ సహా డిజిటల్ అంశాలపై చర్చించారు. కనెక్టివిటీ రంగంలో సహకారం గురించి కూడా ఇరు పక్షాలు చర్చించాయి మరియు కనెక్టివిటీ ప్రాజెక్టులు సార్వభౌమత్వం మరియు ప్రాదేశిక సమగ్రతను గౌరవిస్తాయని నొక్కిచెప్పాయి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, పెట్టుబడుల రక్షణ ఒప్పందం, భౌగోళిక సూచికల ఒప్పందం కోసం జరుగుతున్న చర్చలను వారు సమీక్షించారు మరియు వాటి ప్రాముఖ్యతతో పాటు బహుళపక్ష స్థాయిలో పూర్తి సహకారం మరియు ఆర్థిక సమస్యలపై క్రమం తప్పకుండా ద్వైపాక్షిక చర్చల ఆవశ్యకతను అంగీకరించారు. కొత్తగా ప్రారంభించిన ఇండియా – EU ట్రేడ్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ పురోగతి, పరిధిని కూడా వారు సమీక్షించారు మరియు మే 16న బ్రస్సెల్స్ లో TTC యంత్రాంగం కింద విజయవంతమైన మొదటి మంత్రిత్వ సమావేశం కోసం ఎదురుచూశారు.

4. సురక్షితమైన, సుసంపన్నమైన, మరింత ప్రజాస్వామిక ప్రపంచం కోసం ఈయూ, భారత్ దృక్పథాల గురించి మాట్లాడుకున్నాయి. 2021లో EU-ఇండియా హ్యూమన్ రైట్స్ డైలాగ్ పునఃప్రారంభం కావడాన్ని వారు అభినందించారు. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉక్రెయిన్లో సమగ్రమైన, న్యాయమైన, శాశ్వత శాంతి నెలకొనాల్సిన అవసరాన్ని వారు నొక్కి చెప్పారు. నిబంధనల ఆధారిత అంతర్జాతీయ వ్యవస్థ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, పారదర్శకత, వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడాన్ని గౌరవించాలని ఇరు పక్షాలు నొక్కిచెప్పాయి.

5. సీమాంతర దాడులతో సహా అన్ని రూపాల్లో ఉగ్రవాదాన్ని, హింసాత్మక తీవ్రవాదాన్ని వారు నిర్ద్వంద్వంగా ఖండించారు.

6. గ్లోబల్ గేట్ వే ద్వారా సహా సహకారాన్ని బలోపేతం చేయడానికి ప్రాంతాలను గుర్తించడం, తదుపరి భారత్-EU శిఖరాగ్ర సదస్సుకు ప్రాధాన్యాలను పరిశీలించడం వంటి అంశాలతో అన్ని రంగాల్లో తమ భాగస్వామ్యాన్ని పెంచడానికి వారు తమ నిబద్ధతను వ్యక్తం చేశారు.

**న్యూ ఢిల్లీ**

**మే 09, 2023**